

# దళిత సాధికారత

DBRC News Letter

DALIT BAHUJAN RESOURCE CENTRE

April - June, 2021 | For private circulation only | Volume - 1 Issue - 10


## కోవిడ్‌పై పోరులో భాగస్వాములైన వారికి ధన్యవాదాలు

కోవిడ్ మహమ్మారి 2వ దశలో చూపించిన ఉధృతి సమాజాన్ని కలవరపాటుకు గురిచేసింది. మన కళ్ళముందే వేలాది మంది మిత్రులను, సహచరులను, బంధువులను నిర్జీవులను చేసింది. రోజువారీ కూలీ చేసుకుంటే గాని గడవని లక్షలాది కుటుంబాలను ఆకలిలోకి నెట్టివేసింది. పరిస్థితులను అర్థంచేసుకున్న దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆకలి, ఆపదలోనున్న వారికి సాధ్యమైన సహాయం చేయాలనే తలంపుతో కోవిడ్ రెస్పాన్స్-2ను ప్రారంభించింది. డి.బి.ఆర్.సి. టీం సభ్యులు, వారి బంధుమిత్రుల విరాళాలతో ప్రారంభమైన ఈ సహాయ కార్యక్రమాలకు చాలామంది దాతలు తమ వంతు సహకారాన్ని అందించి ముందుకు నడిపించారు. దీని ద్వారా సమాజంలో అత్యంత దుర్భరమైన పరిస్థితుల్లో జీవిస్తున్న వేస్టుపిక్కర్లు, దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, వలస కూలీలు, ట్రాన్స్‌జండర్లు, గత్యంతరం లేని స్థితిలో ఉపాధి పనులకు వచ్చిన కూలీలు, కరోనాకు గురై గృహ క్వారంటైన్‌లో బిక్కుబిక్కుమంటున్న వ్యక్తులకు నిత్యావసర వస్తువులు, పోషకాహార కిట్లు, మాస్కులు, శానిటైజర్లు, మొదలైన వాటిని గుంటూరు, కృష్ణా, ప్రకాశం, పశ్చిమ గోదావరి, విశాఖ పట్నం జిల్లాల్లోని 10 వేల మందికి అందచేయడం జరిగింది. ఈ మహత్తర సహాయ కార్యక్రమాల్లో భాగస్వాములైన ప్రభుత్వ అధికారులకు, కార్యకర్తలకు, క్షేత్రస్థాయి సిబ్బందికి మరియు సహాయాన్ని స్వీకరించిన వివిధ వర్గాలకు హృదయపూర్వక ధన్యవాదాలు.

**దాతలు పంపిన ప్రతి రూపాయి అవసరంలో ఉన్నవారి సహాయార్థం వినియోగించబడిందని వినయపూర్వకంగా తెలియజేస్తున్నాను.**

– అల్లడి దేవకుమార్



**ఉపాధిహామీ కూలీలు**
5500 మందికి మాస్కులు, శానిటైజర్లు



**వేస్ట్ పిక్కర్లు**
2100 కుటుంబాలకు నిత్యావసర వస్తువులు & హైజీన్ కిట్స్



**పారిశుధ్య కార్మికులు**
230 మందికి మాస్కులు, గ్లౌజులు, శానిటైజర్లు



**గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు**
500 మందికి అదనపు పోషకాహార కిట్స్



**బాలలు**
600 మందికి పోషకాహార కిట్స్



**దివ్యాంగులు**
185 మందికి నిత్యావసరాలు



**కోవిడ్ బాధితులు**
300 మందికి నిత్యావసరాలు



**ట్రాన్స్‌జండర్లు**
306 మందికి నిత్యావసరాలు

# డా॥ బి.ఆర్. అంబేద్కర్ 130వ జయంతి సందర్భంగా
# సమానత్వం కోసం నడక & ఫొటో ఎగ్జిబిషన్

**ప్రపంచ మేధావి, నవ భారత రాజ్యాంగ నిర్మాత, విద్యావేత్త, రాజనీతిజ్ఞుడు అయిన డా॥ బి.ఆర్. అంబేద్కర్ 130వ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14, 2021న గుంటూరు లాడ్జ్ సెంటర్‌లో ఢిల్లీలోని డా॥ బి.ఆర్. అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్ నుండి సేకరించిన అంబేద్కర్ గారి జీవిత విశేషాల్ని వివరించే 40 అరుదైన ఫొటోలతో ఎగ్జిబిషన్‌ను నిర్వహించడం జరిగింది.** ఈ ఫొటో ఎగ్జిబిషన్‌ను డిప్యూటి మేయర్ వనమా బాలవజ్రబాబు ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ దేశంలో కుల, మత, లింగ, ప్రాంత వివక్షత లేకుండా ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించాలనే ధ్యేయంతో చివరి వరకు పోరాటం చేసిన వ్యక్తి డా॥బి.ఆర్. అంబేద్కర్ అని, ఆయనను ఒక కులానికో, మతానికో, వర్గానికో పరిమితం చేయడం తగదని ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి జె.డి.శీలం పాల్గొని అంబేద్కర్ ఫొటోకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ నేటి యువత అంబేద్కర్ గారి ఆశయాలను కొనసాగించాలని, రాజ్యాంగ పరిరక్షణకై కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం డి.బి.ఆర్.సి. ఏర్పాటు చేసిన సమానత్వం కోసం నడక అనే కార్యక్రమంలో పాల్గొన్నారు.

డి.బి.ఆర్.సి. ఎగ్జిక్యూటివ్ సెక్రటరి అల్లడి దేవకుమార్ మాట్లాడుతూ సమానత్వం కోసం అలుపెరుగక పోరాటం చేసిన మరియు రాజ్యాంగ రూపకల్పనలో ప్రధాన భూమిక పోషించిన డా॥ బి.ఆర్. అంబేద్కర్ గారి జీవిత విశేషాలను ప్రజలందరికీ మరిముఖ్యంగా యువతకు వివరించేందుకు ఈ ఫొటో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. సమాజంలో అవగాహన కల్పించేందుకు భవిష్యత్తులో ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు.



▲ ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న మాజీ కేంద్ర మంత్రి జె.డి. శీలం



▲ ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్

ఇంకా ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, డొక్కా మాణిక్యవరప్రసాద్, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్‌కుమార్, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు మేడికొండ సునీల్ కుమార్, కార్పొరేటర్లు పాపతోటి అంబేద్కర్, బోడపాటి ఉషారాణి, మేడ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం. దేవపాల్, అంబేద్కర్‌వాది ఎం. బాబూరావు, డి.బి.ఆర్.సి. కార్యకర్తలు పాల్గొని దేశ నేతకు నివాళులు అర్పించి, సమానత్వం కోసం నడకలో పాల్గొన్నారు.



# కోవిడ్ పై పోరులో ఉపాధి కూలీలకు అండగా...



వారంతా రోజుకూలీలు. కరువైనా, కరోనా అయినా పనిచేయందే పూట గడవదు. కోవిడ్ విపత్కర పరిస్థితులలో పొట్టకూటి కోసం పనిబాట పట్టారు ఈ కూలీలంతా. వీరే ఉపాధి హామీ పనులకు వెళ్తున్న కూలీలు. అటువంటి పరిస్థితులలో వీరికి కోవిడ్ నియంత్రణకై తీసుకోవాల్సిన జాగ్రత్తలను గూర్చి అవగాహన కల్పించేందుకు ముందుకు కదిలింది దళిత బహుజన రిసోర్స్ సెంటర్. అవగాహన కల్పించడంతో ఆగక కరోనా వ్యాప్తిని అడ్డుకునేందుకు ఈ ఉపాధి హామీ కూలీలందరికీ పని ప్రదేశంలోనే మాస్కులు, శానిటైజర్లను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. స్థానిక సర్పంచ్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, ఎ.పి.వో, యం.డి.వోల సహకారంతో పంపిణీ కార్యక్రమంను నిర్వహించడం జరిగింది.

| జిల్లా పేరు | ఉపాధి కూలీల సంఖ్య |
|---|---|
| పశ్చిమ గోదావరి | 1951 |
| గుంటూరు | 2574 |
| ప్రకాశం | 1090 |
| కృష్ణా | 87 |
| **మొత్తం** | **5702** |




ఉపాధిహామీ కూలీలకు కోవిడ్-19 బారినపడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను వివరిస్తున్న డి.బి.ఆర్.సి. రాష్ట్ర కార్యదర్శి, అల్లడి దేవకుమార్ మరియు పశ్చిమగోదావరి జిల్లా కోఆర్డినేటర్- ఎస్.జ్యోతి, కమ్యూనిటీ మొబిలైజర్- జి. ఝాన్సీరాణి తదితరులు

# కోవిడ్ పై పోరులో ఉపాధి కూలీలకు అండగా...



కట్టమూరు, సత్తెనపల్లి




సత్తెనపల్లి, గుంటూరు జిల్లా




ముప్పాళ్ళ, గుంటూరు జిల్లా




లింగపాలెం, పశ్చిమ గోదావరి జిల్లా



కులం పునాదుల మీద దేనినీ సాధించలేం.. ఒక జాతిని, నీతిని నిర్మించలేం. - డా॥ బి.ఆర్. అంబేద్కర్

# కోవిడ్ పై పోరులో ఉపాధి కూలీలకు అండగా...



విప్పర్లవారిపాలెం అద్దంకి మండలం ప్రకాశం జిల్లా



పెదవేగి, పశ్చిమ గోదావరి జిల్లా



నైనవరం, కృష్ణా జిల్లా



పెదపాడు, పశ్చిమ గోదావరి

జీవించేందుకే మనిషి తినాలి. సమాజ సంక్షేమానికై జీవించాలి. - డా॥ బి.ఆర్. అంబేద్కర్

# కోవిడ్ పై పోరులో వేస్ట్ పిక్కర్లకు, వలస కార్మికులకు బాసటగా...




రోడ్ల ప్రక్కన, డంపింగ్ యార్డులలో ఇతరులు వాడి పారేసిన వస్తువులు, కాగితాలు ఏరుకుంటూ వాటిని అమ్మగా వచ్చిన ఆదాయం మాత్రమే జీవనాధారంగా గలవారు వేస్ట్ పిక్కర్లు. కరోనా మహమ్మారి కారణంగా ప్రభుత్వం లాక్‌డౌన్ ప్రకటించడంతో వీరి పరిస్థితి ఒడ్డునపడ్డ చేపల మాదిరిగా తయారయింది. ప్రభుత్వ సహాయం అందే పరిస్థితి లేదు..పని చేసుకునేందుకు వీలు లేని పరిస్థితిలో వీరి ఇబ్బందిని గమనించిన డి.బి.ఆర్.సి. నిత్యావసర సరుకుల పంపిణీ ద్వారా వీరికి చేయూతనందించిది.

**వేస్ట్ పిక్కర్లకు, వలస కార్మికులకు పంపిణీ చేసిన సరుకులు**

| | |
|---|---|
| 1. బెల్లం | 9. కందిపప్పు |
| 2. పల్లీలు | 10. వంటనూనె |
| 3. పసుపు | 11. గోధుమపిండి |
| 4. కారం | 12. టీ పొడి |
| 5. గోదుమరవ్వ | 13. మాస్కులు |
| 6. రాగిపిండి | 14. శానిటైజర్లు |
| 7. సబ్బులు | 15. చింతపండు |
| 8. బియ్యం | 16. బొంబాయిరవ్వ |

| జిల్లా పేరు | వేస్ట్ పిక్కర్ల సంఖ్య |
|---|---|
| పశ్చిమ గోదావరి | 97 |
| గుంటూరు | 655 |
| ప్రకాశం | 86 |
| కృష్ణా | 602 |
| విశాఖపట్నం | 750 |
| మొత్తం | 2190 |




▲ వేస్ట్ పిక్కర్లకు కోవిడ్-19 బారినపడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను వివరిస్తున్న వనమా వజ్రబాబు డిప్యూటి మేయర్, స్థానిక కార్పొరేటర్ పి. జ్యోతి తదితరులు



వినయం, శీలం లేని విద్యావంతుడు మృగం కంటే ప్రమాదకరం. - డా॥ బి.ఆర్. అంబేద్కర్

## కోవిడ్ పై పోరులో వేస్ట్ పికర్లకు, వలస కార్మికులకు బాసటగా...



ఆరోగ్య కార్యకర్తలు ఎంత నచ్చచెప్పినా వ్యాక్సిన్ వేసుకొనడానికి నిరాకరించిన నాయుడుపేట డంపింగ్‌యార్డు వేస్టు పికర్లకు డి.బి.ఆర్.సి. నగర కోఆర్డినేటర్ వి. రవితేజ




అద్దంకి, ప్రకాశం జిల్లా

## కోవిడ్ పై పోరులో వేస్ట్ పికర్లకు, వలస కార్మికులకు బాసటగా...







డి.బి.ఆర్.సి. అందజేసిన
నిత్యావసర సరుకుల కిట్లతో వలస కార్మికులు


నేను, నా దేశం ఈ రెంటిలో నా దేశమే ముఖ్యమైనది. - డా॥ బి.ఆర్. అంబేద్కర్

## కోవిడ్ పై పోరులో వేస్ట్ పికర్లకు, వలస కార్మికులకు బాసటగా...




▲ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక కౌన్సిలర్ వెంకట నారాయణ, డి.బి.ఆర్.సి. రాష్ట్ర కార్యదర్శి అల్లడి దేవకుమార్, డి.బి.ఆర్.సి. ప్రతినిధులు మేడే వెంకటరమణ, మల్లెల చిన్నప్ప




▲ వేస్ట్ పికర్లకు నిత్యావసరాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కృష్ణాజిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారి ఎమ్. రుక్మందయ్య, పెనమలూరు తహశీల్దార్ బి. బద్రునాయక్, వై.ఎస్సార్ తాటిగడప మున్సిపల్ కమిషనర్ డా॥ ఎమ్. ప్రకాష్‌రాజ్ తదితరులు

## కోవిడ్ పై పోరులో వేస్ట్ పికర్లకు, వలస కార్మికులకు బాసటగా...







▲ వాంబే కాలనీ వేస్ట్ పికర్లకు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ తహశీల్దార్ చంద్రమౌళి, వైఎస్సార్ పార్టీ డివిజన్ ఇన్‌చార్జి జి. నారాయణ



నీకోసం జీవిస్తే నీలోనే జీవిస్తావు జనంకోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు. - డా॥ బి.ఆర్.అంబేద్కర్

## కోవిడ్ పై పోరులో వేస్ట్ పికర్లకు, వలస కార్మికులకు బాసటగా...







▲ మెప్మా ప్రోగ్రాం ఆఫీసర్ కృష్ణమూర్తి, SC/ST Committee సభ్యులు నేతల అజయబాబు, WISE NGO డైరక్టర్ లక్ష్మీ కుమారి, డి.బి.ఆర్.సి. ప్రోగ్రాం కోర్డినేటర్ చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్, డి.బి.ఆర్.సి. ప్రతినిధులు జ్యోతి, సురేష్ తదితరులు

## కోవిడ్ పై పోరులో వేస్ట్ పికర్లకు, వలస కార్మికులకు బాసటగా...









ఎంత ఎక్కువ కాలం బతికామన్నది కాదు, ఎంత గొప్పగా జీవించామన్నదే ముఖ్యం. - డా॥ బి.ఆర్. అంబేద్కర్

## కోవిడ్ పై పోరులో వేస్ట్ పికర్లకు, వలస కార్మికులకు బాసటగా...






## కోవిడ్ పై పోరులో వేస్ట్ పిక్కర్లకు, వలస కార్మికులకు బాసటగా...







▲ కొలకలూరు, తెనాలి, గుంటూరు జిల్లా



యడ్లలింగయ్య కాలనీ, తెనాలి, గుంటూరు జిల్లా



నేను... నా దేశం... ఈ రెంటిలో... నా దేశమే ముఖ్యమైనది. - డా॥ బి.ఆర్. అంబేద్కర్

## కోవిడ్ పై పోరులో వేస్ట్ పికర్లకు, వలస కార్మికులకు బాసటగా...







▲ విశాఖపట్నం లోని వేస్ట్ పికర్లకు రేషన్ కిట్ల పంపిణీ కార్యక్రమం

## కోవిడ్ పై పోరులో వేస్ట్ పికర్లకు, వలస కార్మికులకు బాసటగా...




ఎస్టీ కాలనీ
రామచంద్ర నగర్,
విశాఖపట్నం



వడ్లపూడి
విశాఖపట్నం

▲ నిత్యావసరాలను అందుకున్న వేస్ట్ పికర్లు



ఆశయాలను ఆచరణలో పెడితే మనిషి మహనీయుడు అవుతాడు. - డా॥ బి. ఆర్. అంబేద్కర్

# గర్భిణీ స్త్రీలు మరియు బాలింతలకు బాసటగా...



కోవిడ్ నియంత్రణకు మాస్క్ ధరించడం, శానిటైజర్ ఉపయోగించడం, సామాజిక దూరం పాటించడం ఒక ఆయుధమైతే రోగనిరోధక శక్తిని వృద్ధి చేసుకోవడం మరొక ఆయుధం. కోవిడ్ నియంత్రణలో భాగంగా గర్భిణీ స్త్రీలు మరియు బాలింతలకు రోగనిరోధక శక్తిని పెంపుదల చేసుకునేందుకు గాను పౌష్టికాహార కిట్లను అందించడం జరిగింది.

**గర్భిణీ/బాలింతలకు పంపిణీ చేసిన పౌష్టికాహార కిట్లు**

| | |
|---|---|
| 1. బెల్లం | 7. వంటనూనె |
| 2. పల్లీలు | 8. సబ్బులు |
| 3. బొబ్బర్లు | 9. గోధుమ పిండి |
| 4. పెసలు | 10. మాస్కులు |
| 5. రాగిపిండి | 11. శానిటైజరు |
| 6. బొంబాయి రవ్వ | |

| జిల్లా పేరు | గర్భిణీ స్త్రీలు, బాలింతల సంఖ్య |
|---|---|
| పశ్చిమ గోదావరి | 118 |
| గుంటూరు | 283 |
| ప్రకాశం | 96 |
| కృష్ణా | 5 |
| మొత్తం | 502 |




ICDS సిబ్బంది సహకారంతో కోవిడ్ 2వ దశ లాక్‌డౌన్ సమయంలో గర్భిణీ, బాలింతలకు పౌష్టికాహార కిట్లను అందజేస్తున్న డి.బి.ఆర్.సి. కార్యకర్తలు

# గర్భిణీ స్త్రీలు మరియు బాలింతలకు బాసటగా...




ఈదర
ముండ్లమూరు మండలం
ప్రకాశం జిల్లా




తడికెలపూడి
పశ్చిమ గోదావరి జిల్లా




కె.వి.పి. కాలనీ, గుంటూరు



నేను, నా దేశం ఈ రెంటిలో నా దేశమే ముఖ్యమైనది. - డా॥ బి.ఆర్. అంబేద్కర్

# గర్భిణీ స్త్రీలు మరియు బాలింతలకు బాసటగా...




ముప్పాళ్ళ, గుంటూరు




పాములదిబ్బ, ఏలూరు

▲ డి.బి.ఆర్.సి. అందజేసిన పౌష్ఠికాహార కిట్లతో గర్భిణీ, బాలింతలు

# కోవిడ్ పై పోరులో ట్రాన్స్‌జండర్లకు, దివ్యాంగులకు తోడుగా...




సమాజంలో గౌరవ మర్యాదల ఊసేలేని బ్రతుకులు వారివి. ఉనికి ఉన్నప్పటికీ అదీ నామమాత్రమే. వారే ట్రాన్స్‌జండర్లు. కరోనా 2nd Wave శరవేగంగా విస్తరించిన సమయంలో పట్టించుకునే నాథుడే లేక దిక్కుతోచని స్థితిలో ఇబ్బంది పడుతున్న ట్రాన్స్‌జండర్లకు అండగా నిలిచింది డి.బి.ఆర్.సి. బియ్యం మరియు నిత్యావసరాలు అందించి సహాయం చేసింది.

**ట్రాన్స్‌జండర్లకు, దివ్యాంగులకు పంపిణీ చేసిన కిట్లు**

| | | |
|---|---|---|
| 1. బెల్లం | 6. చింతపండు | 11. శానిటైజర్లు |
| 2. పల్లీలు | 7. రాగిపిండి | 12. బియ్యం |
| 3. పసుపు | 8. టీ పొడి | 13. కందిపప్పు |
| 4. కారం | 9. సబ్బులు | 14. వంటనూనె |
| 5. గోదుమరవ్వ | 10. మాస్కులు | |

| జిల్లా పేరు | ట్రాన్స్ జండర్ల సంఖ్య |
|---|---|
| పశ్చిమ గోదావరి | 3 |
| గుంటూరు | 10 |
| ప్రకాశం | 41 |
| కృష్ణా | 16 |
| మొత్తం | 70 |




ఇందిరాకాలనీ, ఒంగోలు

ఒంగోలు లోని ట్రాన్స్‌జండర్లకు రిలీఫ్ మెటీరియల్‌ను అందజేస్తున్న డి.బి.ఆర్.సి. రాష్ట్ర కార్యదర్శి అల్లడి దేవకుమార్ ప్రకాశంజిల్లా కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు, రమణమూర్తి తదితరులు



ఆశయాలను ఆచరణలో పెడితే మనిషి మహనీయుడు అవుతాడు. - డా॥ బి. ఆర్. అంబేద్కర్

# కోవిడ్ పై పోరులో ట్రాన్స్ జండర్లకు, దివ్యాంగులకు తోడుగా...






▲ కోవిడ్ లాక్‌డౌన్ కారణంగా జీవనోపాధి దెబ్బతిని, ఇతరులపై ఆధారపడలేక ఇబ్బందిపడిన వికలాంగులకు రిలీఫ్ కిట్ల పంపిణీ ద్వారా సహాయం అందించింది డి.బి.ఆర్.సి.



| జిల్లా పేరు | దివ్యాంగుల సంఖ్య |
|---|---|
| పశ్చిమ గోదావరి | 36 |
| గుంటూరు | 54 |
| ప్రకాశం | 37 |
| కృష్ణా | 8 |
| మొత్తం | 135 |







దేశం అభివృద్ధి చెందడమంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదు. పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి. - డా॥ బి.ఆర్. అంబేద్కర్

# కోవిడ్ పై పోరులో కోవిడ్ బాధితుల బాధను పంచుకుంటూ...



అందరూ కలిసిమెలిసి పండుగలు, ఫంక్షన్లు చేసుకునే సంస్కృతి నుండి ప్రక్కవారు తుమ్మినా, దగ్గినా కనుచూపుమేరలో కనబడకుండా పారిపోయే పరిస్థితులలో ప్రస్తుతం మనమంతా ఉన్నాము. కరోనా మహమ్మారి 2వ దశలో ఎన్నో కుటుంబాలను ఆర్థికంగా-మానసికంగా, సామాజికంగా అనేక ఇబ్బందులకు గురిచేసింది. కరోనా సోకిన కారణంచేత చుట్టాలు, స్నేహితులు, ప్రక్కింటివారు సైతం పలకరించకుండా, కనీస సహకారం అందించకుండా వెలివేసిన కుటుంబాలెన్నో...అటువంటి పరిస్థితులలో కోవిడ్ కారణంగా ఇబ్బంది పడిన కుటుంబాలకు నిత్యావసర సరుకులతో పాటుగా మానసిక స్థైర్యాన్ని అందించి సామాజిక స్పృహను ప్రోదిచేసింది డి.బి.ఆర్.సి.

| జిల్లా పేరు | కోవిడ్ బాధితుల సంఖ్య |
|---|---|
| పశ్చిమ గోదావరి | 67 |
| గుంటూరు | 28 |
| ప్రకాశం | 12 |
| కృష్ణా | 25 |
| మొత్తం | 132 |

**కోవిడ్ బాధితులకు పంపిణీ చేసిన కిట్లు**

| | |
|---|---|
| 1. బెల్లం | 7. సబ్బులు |
| 2. పల్లీలు | 8. మాస్కులు |
| 3. పసుపు | 9. శానిటైజర్లు |
| 4. కారం | 10. బియ్యం |
| 5. గోదుమరవ్వ | 11. కందిపప్పు |
| 6. రాగిపిండి | 12. వంటనూనె |



అబ్బూరు సత్తెనపల్లి



లంకపేట, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా



కులం పునాదుల మీద దేనినీ సాధించలేం.. ఒక జాతిని, నీతిని నిర్మించలేం. - డా॥ బి.ఆర్.అంబేద్కర్

# కోవిడ్ పై పోరులో కోవిడ్ బాధితుల బాధను పంచుకుంటూ...


గుంటూరు


విజయవాడ



సత్తెనపల్లి



పశ్చిమ గోదావరి జిల్లా



గుంటూరు


పశ్చిమ గోదావరి జిల్లా


విజయవాడ

# కోవిడ్ పై పోరులో బాల బాలికలకు బాసటగా...

కోవిడ్-19 2వ సహాయక చర్యలలో భాగంగా దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అవుట్‌డోర్ లెర్నింగ్ సెంటర్‌లలోని పిల్లలకు పౌష్ఠికాహార కిట్లను పంపిణీ చేయడం జరిగింది.






పోషకాహార కిట్లతో బాలల విజ్ఞాన కేంద్రం లోని విద్యార్థినీ విద్యార్థులు - ముప్పాళ్ళ

**బాల బాలికలకు పంపిణీ చేసిన కిట్లు**

| | |
|---|---|
| 1. చిక్కీలు | 6. రాగిపిండి |
| 2. బిస్కెట్లు | 7. పాల పిండి |
| 3. అటుకులు | 8. బ్రష్, పేస్టు |
| 4. బెల్లం | 9. సబ్బులు |
| 5. పల్లీలు | |

| జిల్లా పేరు | బాల బాలికల సంఖ్య |
|---|---|
| పశ్చిమ గోదావరి | 25 |
| గుంటూరు | 220 |
| ప్రకాశం | 24 |
| కృష్ణా | 174 |
| మొత్తం | 443 |




ముప్పాళ్ళ బాలల విజ్ఞాన కేంద్రం లోని పిల్లలకు పోషకాహార కిట్లను అందజేస్తున్న డి.బి.ఆర్.సి. రాష్ట్ర కార్యదర్శి అల్లడి దేవకుమార్ మరియు గుంటూరు కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప, మేడే వెంకటరమణ తదితరులు



వినయం, శీలం లేని విద్యావంతుడు మృగం కంటే ప్రమాదకరం. - డా|| బి.ఆర్. అంబేద్కర్

# కోవిడ్ పై పోరులో బాల బాలికలకు బాసటగా...




▲ తెనాలి లోని బాలల విజ్ఞాన కేంద్రం లోని పిల్లలకు పోషకాహార కిట్లను అందజేసిన డి.బి.ఆర్.సి. సిబ్బంది




▲ పోషకాహార కిట్లతో బాలల విజ్ఞాన కేంద్రం లోని విద్యార్థినీ విద్యార్థులు – వై.యస్.ఆర్. కాలనీ, పశ్చిమ గోదావరి జిల్లా

# కోవిడ్ పై పోరులో బాల బాలికలకు బాసటగా...




దత్తాత్రేయ కాలనీ,
ఒంగోలు







ఇప్పటం
గుంటూరు జిల్లా



నేను... నా దేశం... ఈ రెంటిలో... నా దేశమే ముఖ్యమైనది. - డా|| బి.ఆర్. అంబేద్కర్



కోవిడ్ 2వ దశ సమయంలో ...

# డి.బి.ఆర్.సి. సహాయక చర్యలపై అధికారుల స్పందన



### వేస్ట్ పిక్కర్లకు తోడ్పాటు

కోవిడ్ సమయంలో లాక్‌డౌన్ కారణంగా ఉపాధి కోల్పోయి జీవనం దుర్భరంగా మారిన వేస్ట్ పిక్కర్లకు తోడ్పాటు నందించేందుకు మేమున్నామంటూ డి.బి.ఆర్.సి. ముందుకు రావటం ఎంతో గొప్ప విషయం. వేస్ట్ పిక్కర్ల అభివృద్ధికై కృషి చేస్తున్న డి.బి.ఆర్.సి.కి సహాయ సహకారాలందించేందుకు ఎప్పటికీ ముందుంటాం.

**- ఎమ్. రుక్మందయ్య,**
జిల్లా గిరిజన సంక్షేమాధికారి, కృష్ణా జిల్లా



### అనాథలకు అండగా డి.బి.ఆర్.సి.

కరోనా కారణంగా ఉపాధి కోల్పోయిన వారికి, తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన వారికి ప్రభుత్వం అందిస్తున్న ఉపకార వేతనం, పెన్షన్లు అందేవిధంగా పనిచేస్తూ, మరోప్రక్క ఉచితంగా నిత్యావసరాలను అందిస్తున్న డి.బి.ఆర్.సి. సేవలు అభినందనీయం.

**- జి. లక్ష్మీదేవి**
స్త్రీ-శిశు సంక్షేమశాఖ ప్రాజక్టు డైరెక్టర్, ప్రకాశం జిల్లా



### గర్భిణీ, బాలింతలకు నాణ్యమైన పౌష్టికాహారం

కరోనా లాక్‌డౌన్ కారణంగా పనులు లేక ఇబ్బంది పడుతున్న సమయంలో ఆరోగ్యంగా ఉంటూ వ్యాధి నిరోధక శక్తిని మెరుగు పరచుకునేందుకు గర్భిణీ, బాలింతలకు నాణ్యమైన పౌష్టికాహారంతో కూడిన కిట్లను అందించడం ఎంతో గొప్ప విషయం.

**- శ్రీదేవి**
సి.డి.పి.ఒ., గుంటూరు అర్బన్-2



### పేదలకు ఉచిత నిత్యావసరాలు, మాస్కులు, శానిటైజర్లు

కరోనా సమయంలో ధైర్యంగా ప్రజల వద్దకు వచ్చి వారికి అవసరమైన నిత్యావసరాలు, మాస్కులు, శానిటైజర్లు ఉచితంగా అందిచిన డి.బి.ఆర్.సి. సంస్థ సేవలు అభినందనీయం

**- ఎమ్. విశ్వనాథ్,**
ఎమ్.డి.ఒ., పెదపాడు



### డి.బి.ఆర్.సి. చిత్తశుద్ధి గొప్పది

కరోనా ఉధృతికి సైతం భయపడకుండా కమ్యూనిటీకి సహాయం అందించేందుకు నిరంతరం పనిచేస్తున్న డి.బి.ఆర్.సి. చిత్తశుద్ధి గొప్పది.

**- ఎ. శ్రీనివాసరావు**
మండల విద్యాశాఖాధికారి, సత్తెనపల్లి



### బలహీన వర్గాల అభివృద్ధే డి.బి.ఆర్.సి. ధ్యేయం

కరోనా ప్రభావంతో ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలకు నిత్యావసరాలను అందించి ప్రతి దశలో వారి అభివృద్ధికి తోడ్పడుతున్న డి.బి.ఆర్.సి. సేవలు మెచ్చుకోదగినవి.

**- కృష్ణమూర్తి**
మెప్మా ప్రోగ్రాం ఆఫీసర్, ఏలూరు



మణికేశ్వరం, అద్దంకి, ప్రకాశం జిల్లా

**జూన్ 20 నుండి 30 వరకు**

# పంట సాగుదారుల చట్టంపై (కౌలు రైతుల) ప్రచారోద్యమం

ప్రతి కౌలు రైతుకు సాగుదారు కార్డు జారీ చేసి, అవసరమైన పంట రుణాలు ఇప్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలోని రైతు భరోసా కేంద్రాల వద్ద నిర్వహించిన అవగాహనా సదస్సులలో భాగంగా డి.బి.ఆర్.సి. ఆధ్వర్యంలో 2021 జూన్ 20 నుండి జూన్ 30 వరకు పంట సాగుదారుల (కౌలు రైతుల) చట్టంపై గుంటూరు, ప్రకాశం, పశ్చిమ గోదావరి జిల్లాలలో ప్రచారోద్యమం నిర్వహించడం జరిగింది.



అచ్చంపేట, గుంటూరు జిల్లా








నీకోసం జీవిస్తే నీలోనే జీవిస్తావు జనంకోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు. - డా॥ బి.ఆర్. అంబేద్కర్

### ప్రచారోద్యమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం:

- భూ యజమానులందరికీ తమ కౌలుదారులకు తగు సహాయ సహకారాలు అందజేసేవిధంగా తగిన అవగాహన కల్పించడం.
- పంట సాగుదారు కార్డుదారులందరికీ ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో క్రాప్‌లోన్లు మంజూరు చేయడం.
- పంట సాగుదార్లు అందరికీ కిసాన్ క్రెడిట్ కార్డులు అందజేయుట.
- వివిధ రుణ సంస్థల నుండి తీసుకున్న రుణాన్ని ఇంతవరకు చెల్లించని రైతులకు తిరిగి రుణం చెల్లించేటట్లు అవగాహన కల్పించడం.

డి.బి.ఆర్.సి. వారు కౌలు రైతుల గుర్తింపు కార్డుల పూర్తి సమాచారముతో కూడిన కరపత్రమును ముద్రించడం జరిగింది. ఆ కరపత్రములో ప్రచారోద్యమం యొక్క ముఖ్య ఉద్దేశ్యాలు, పంట సాగుదారు కార్డు ముఖ్య ఉద్దేశ్యాలు, కౌలు రైతుల గుర్తింపునకు ముఖ్యమైన నిబంధనలు, గ్రామ వాలంటీర్ మరియు విఆర్.ఒ. బాధ్యతలు, సాగుదారు కార్డు పొందడం ఎలా అనే అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సమాచారముతో కూడిన ఫ్లెక్స్ బ్యానర్లు ప్రముఖ కూడలిలో, మండల అధికారి కార్యాలయములలో, ఆటోలకు అంటించి, కరపత్రములు పంచుట ద్వారా ఈ ప్రచారోద్యమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమములో గ్రామ సచివాలయం సిబ్బది, వి.ఆర్.ఒ., విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ తదితర ప్రభుత్వ అధికారుల పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమములో కౌలు రైతులకు మరియు భూ యజమానులకు గల అనేక సందేహాల ను తీర్చడం జరిగింది. కౌలు రైతులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి వి.ఆర్.ఒ. సహకారంతో వెంటనే కౌల ం రైతు గుర్తింపు కార్డును నమోదు చేయించడం జరిగింది. అదేవిధంగా భూ యజమానులకు వారి భూమిపై హక్కు కల్పించి, కౌలు రైతులకు సహకరించే విధంగా అవగాహన కల్పించడం జరిగింది.


రుద్రవరం, ముప్పాళ్ళ, గుంటూరు జిల్లా


సింగ్‌గూడెం, లింగపాలెం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా


రాజంపల్లి, దర్శి, ప్రకాశం జిల్లా


పెదవేగి, పశ్చిమ గోదావరి జిల్లా


ధర్మాజీగూడెం, లింగపాలెం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా

గుంటూరు, ప్రకాశం, పశ్చిమ గోదావరి జిల్లాలలోని జిల్లా కో-ఆర్డినేటర్లు మరియు కమ్యూనిటీ మొబిలైజర్ల ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ ప్రచారోద్యమంలో 18 మండలాలు, 122 గ్రామాలలోని 4205 మంది కౌలు రైతులు మరియు భూ యజమానులకు అవగాహన కల్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో భాగంగా 152 మంది కౌలు రైతులకు పంట సాగుదారుల గుర్తింపు కార్డులు వచ్చేలా సహకరించడం జరిగింది. 10,000 కరపత్రాలను, సమాచారంతో కూడిన 100 ఫ్లెక్స్ బ్యానర్లను రైతు భరోసా/సచివాలయాల వద్ద ఉంచడం జరిగింది. గ్రామాలలో అవగాహన కల్పించడంలో భాగంగా పంచడం జరిగింది. ◆




# ఆపరేషన్ ముస్కాన్ తో బాల కార్మికులకు విముక్తి

**తల్లిదండ్రులు లేక అనాథలుగా మారిన బాలలు కొందరైతే ఇంటినుండి పారిపోయి గమ్యం తెలియక అనాథ జీవితం గడుపుతున్న బాలలు ఇంకొందరు. మరియు కుటుంబ ఆర్థిక ఇబ్బందుల కారణంగా బాల్యాన్ని కోల్పోయి బాల కార్మికులుగా మిగిలినవారు మరికొందరు.**

ఇటువంటి బాలల సమస్యలను గుర్తించి వారి సంరక్షణే ధ్యేయంగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ విభాగాలు, స్వచ్ఛంద సంస్థలు, అధికారులు ఐకమత్యంగా తలపెట్టిన కార్యక్రమం ఆపరేషన్ ముస్కాన్.




ఈ కార్యక్రమంలో భాగంగా ఐ.సి.డి.ఎస్. సూపర్‌వైజర్స్, సబ్‌ఇన్స్‌స్పెక్టర్స్, మండల విద్యాశాఖాధికారులు, లేబర్ ఇన్స్‌స్పెక్టర్లు మరియు మండల స్థాయి అధికారులతో కలిసి దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ప్రకాశం జిల్లా కార్యకర్తలు జూన్ నెలలో 3 రోజులు నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్‌లో పాల్గొనడం జరిగింది. అందులో భాగంగా డి.బి.ఆర్.సి. ఆధ్వర్యంలో 80 మంది బాల కార్మికులను గుర్తించడం జరిగింది. వీరంతా వలస కార్మికుల పిల్లలు. కుటుంబ ఆర్థిక ఇబ్బందుల కారణంగా బడికి దూరమయ్యి తల్లిదండ్రులతో పాటుగా కూలీలుగా మారారు.



ఈ 80 మంది పిల్లలను పని మాన్పించి మరలా స్కూల్స్‌కు పంపేవిధంగా వారి తల్లిదండ్రులతో మాట్లాడి ఒప్పించడం జరిగింది. మరియు ఇంటినుండి పారిపోయి దిక్కుతోచక రైల్వేస్టేషన్‌లో ఉన్న 5 గురు పిల్లలను గుర్తించి వారి స్త్రీ-శిశు సంక్షేమ శాఖవారు నిర్వహిస్తున్న సీజనల్ హాస్టల్స్ నందు చేర్పించడం జరిగింది.



ఎంత ఎక్కువ కాలం బతికామన్నది కాదు, ఎంత గొప్పగా జీవించామన్నదే ముఖ్యం. - డా॥ బి.ఆర్. అంబేద్కర్



వాంబే కాలనీ
విజయవాడ

# కోవిడ్ నియంత్రణకై అవగాహనా కార్యక్రమాలు



ఇందిరా కాలనీ, ఏలూరు

**కోవిడ్ నియంత్రణ కార్యక్రమాలలో భాగంగా కోవిడ్ మొదటి, రెండవ దశల్లో ఎదుర్కొన్న ఇబ్బందులు మరలా పునరావృతం కాకుండా ఉండేందుకు కోవిడ్ మూడవ దశ వస్తే ఎదుర్కోవడానికి తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహనా కార్యక్రమాలను నిర్వహించారు.**



డంపింగ్ యార్డు, గుంటూరు

ఈ ప్రచారోద్యమంలో భాగంగా కోవిడ్‌ను ఏవిధంగా గుర్తించాలి? లక్షణాలు గమనించినట్లయితే వెంటనే ఏమి చేయాలి? కోవిడ్ వ్యాప్తి చెందకుండా ఉండేందుకు 0-18 సం॥లోపు పిల్లలకు ఆరోగ్య సూచనలు మరియు కోవిడ్ తీవ్రతను తగ్గించేందుకు తీసుకోవలసిన అందుబాటులో దొరికే పౌష్టికాహారం మొ॥ అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది.

కోవిడ్ మూడవ దశ వస్తే చిన్న పిల్లలకు ముప్పు ఎక్కువ అనే వార్తల నేపథ్యంలో వీలైనంతవరకు పిల్లల విషయంలో ఏయే జాగ్రత్తలు తీసుకోవాలనే విషయాలను వివరించడం జరిగింది.



ఒంగోలు. ప్రకాశం జిల్లా

గుంటూరు, తెనాలి, విజయవాడ మరియు ఏలూరులో సిటీ కోఆర్డినేటర్ల ఆద్వర్యంలో జూన్ 21, 22,23 తేదీలలో మూడు రోజులపాటు నిర్వహించిన ఈ ప్రచారోద్యమంలో 562 మంది వేస్ట్‌పిక్కర్లు పాల్గొని కోవిడ్ మూడవ దశను ఎదుర్కొనేందుకు పాటించవలసిన జాగ్రత్తలను గూర్చి తెలుసుకుంటున్నారు. ✸



▲ గుంటూరు జిల్లా లోని తాడేపల్లి మండలం, ఇప్పటం గ్రామంలో వేస్ట్ పిక్కర్ల పిల్లల కొరకు డి.బి.ఆర్.సి. ఆధ్వర్యంలో **మహాత్మా పూలే జయంతి** సందర్భంగా 2021, ఏప్రిల్ 11న ఏర్పాటు చేసిన **"బాలల విజ్ఞాన కేంద్రం"** ను ప్రారంభిస్తున్న ప్రొఫెసర్ **ఎమ్. త్రిమూర్తులు,** మహాత్మా జ్యోతిరావ్‌పూలే స్టడీ సెంటర్, నాగార్జున యూనివర్సిటి




అవగాహన కల్పిస్తున్న ప్రోగ్రాం కోఆర్డినేటర్ చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్

# మన పొదుపు - మన భవిత

**రెక్కాడితేగానీ డొక్కాడని పరిస్థితులలో బ్రతుకులు వెళ్ళదీస్తున్న వేస్ట్ పిక్కర్లను ఆర్థిక స్వావలంబన, స్వయం ప్రతిపత్తి వైపుగా ప్రోత్సహించేందుకు మరియు అత్యవసర పరిస్థితుల్లో చిన్నచిన్న మొత్తాలకి కూడా వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు ఋణాలను పొందుతూ మోసపోతున్న పరిస్థితులను తగ్గించేందుకు 'మన పొదుపు-మన భవిత' అనే కార్యక్రమానికి ఏప్రిల్ 1, 2021న శ్రీకారం చుట్టింది దళిత బహుజన రిసోర్స్ సెంటర్.**



గుంటూరు జిల్లా ఇప్పటం గ్రామంలో నివాసం ఉంటున్న **35** వేస్ట్‌పిక్కర్ల కుటుంబాలకు తన మిత్రుల సహకారంతో పొదుపు చేసుకునేందుకు ముంతల ను అందించడం జరుగుతుందని, రోజువారీ సంపాదనలో ఎంతోకొంత మొత్తాన్ని తప్పనిసరిగా పొదుపు చేసుకోవాలని చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్ సూచించారు. రోజువారీ పొదుపు అనే అలవాటుతో మొదలయ్యే మార్పు వీరిని ఆర్థిక సాధికారత, స్వాతంత్ర్యం వైపు నడిపించేదిగా ఉండాలనే ఆశయంతో ముందుకు సాగుతుంది డి.బి.ఆర్.సి. ✸



వినయం, శీలం లేని విద్యావంతుడు మృగం కంటే ప్రమాదకరం. - డా॥ బి.ఆర్. అంబేద్కర్

# డి.బి.ఆర్.సి. నిర్వహించిన కార్యక్రమాల న్యూస్ క్లిప్పింగ్స్



## కోవిడ్-19 కారణంగా తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు రూ. 10,00,000/- (పది లక్షల రూపాయలు) ఆర్థిక సహాయం

**1.** కోవిడ్ మహమ్మారి కారణంగా తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన పిల్లలకు భద్రత, జీవనోపాధి మరియు సహాయక చర్యలలో భాగంగా రూ. 10,00,000/- లు ఎక్స్‌గ్రేషియాగా ప్రకటిస్తూ ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ ఆంధ్రప్రదేశ్ వారు మే 19, 2021న జి.ఒ.యం.ఎస్.నం. 243 ని జారీచేశారు.

**2. దరఖాస్తు చేసుకునేందుకు అర్హతలు:**

a) ఎక్స్‌గ్రేషియా కొరకు దరఖాస్తు చేసుకునే తేది నాటికి దరఖాస్తుదారులైన బాలుడు/బాలిక వయస్సు 18 సం॥ లోపు ఉండాలి.

b) కోవిడ్-19 కారణంగా తల్లిదండ్రులిద్దరినీ కోల్పయిన పిల్లలు మాత్రమే అర్హులు.

c) తల్లి లేదా తండ్రి ఎవరో ఒకరు మాత్రమే ఉండి, ఆ తల్లి లేదా తండ్రిని కూడా కోవిడ్-19 కారణంగా కోల్పోయిన పిల్లలు అర్హులు.

d) కుటుంబ సంవత్సర ఆదాయం దారిద్ర్యరేఖకు దిగువున ఉండి, దానిని ధృవీకరిస్తూ రేషన్ కార్డు కలిగి ఉన్నవారు అర్హులు.

e) చనిపోయినవారు కోవిడ్-19 వలనే మరణించారనే నిర్ధారణకు వారికి సంబంధించిన కోవిడ్-19 టెస్ట్ రిపోర్టులు ఉండాలి.

f) ప్రభుత్వం అందించే ఏ ఇతర భీమా పథకం ద్వారా లబ్ధి పొందని బాధితులను మాత్రమే పరిగణలోనికి తీసుకుంటారు.

**3. లబ్ధిదారులకు ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని అందించే విధానం:**

i) మంజూరు చేయబడిన ఎక్స్‌గ్రేషియా రూ.10,00,000/- జిల్లా కలెక్టర్లు నిర్ణయించిన జాతీయ బ్యాంకు నందు డిపాజిట్ చేయబడుతుంది.

ii) డిపాజిట్ చేయబడిన మొత్తానికి సంబంధించిన బాండును లబ్ధిదారులైన పిల్లలకు అందిస్తారు.

iii) ఎక్స్‌గ్రేషియా క్రింద డిపాజిట్ చేయబడిన మొత్తాన్ని లబ్ధిదారులైన బాలుడు/బాలిక తనకి 25 సం॥లు నిండిన తరువాత తన బ్యాంకు ఖాతాకు మార్చుకోవచ్చు.

iv) బాలుడు/బాలికకు 25 సం॥ నిండే వరకు జాతీయ బ్యాంకులో డిపాజిట్ చేసిన మొత్తంపై వచ్చే వడ్డీని పిల్లల బ్యాంకు ఖాతాకు నెలకు లేదా 3 నెలలకు ఒకసారి ఖర్చుల నిమిత్తం జమ చేయబడుతుంది.

## కోవిడ్ కారణంగా మరణించిన వ్యక్తుల అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం (పదిహేనువేల రూపాయలు) రూ. 15,000/-ల ఆర్థిక సహాయం

**1.** 2021-22 సం॥లో కోవిడ్ కారణంగా మరణించిన వ్యక్తుల అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ. 15,000/- (పదిహేను వేల రూపాయలు) మొత్తాన్ని మంజూరు చేయడానికి మే 15 2021న జి.ఒ.యం.ఎస్.నం. 286 ప్రభుత్వం జారీ చేసింది.

## కోవిడ్ నియంత్రణకై NGOs / CSOs మరియు స్వచ్ఛంద సంస్థల సేవలను వినియోగించి జీవో-ఎన్జీవో సమన్వయ పనివిధానాన్ని ఏర్పాటుచేయడం / రూపొందించడం.

కోవిడ్ రెస్పాన్స్ కార్యక్రమాలను సమర్థవంతంగా క్షేత్రస్థాయికి తీసుకువెళ్ళేందుకు APMAS మరియు UNICEF చొరవతో జీవో ఎన్జీవో సమన్వయ కమిటీ ఏర్పాటయింది. దీని ఆవశ్యకతను గుర్తించిన కోవిడ్ కంట్రోల్ & కమాండ్ సెంటర్ అధ్యక్షులు డా॥ కె.ఎస్. జవహర్‌రెడ్డి, ఐ.ఎ.ఎస్., చొరవతో రెవెన్యూశాఖ జులై 2న జి.ఒ.యం.ఎస్.నం. 5 ను జారీచేశారు.

రాష్ట్ర సమన్వయ కమిటీకి ఆంధ్రప్రదేశ్ విపత్తు నిర్వహణ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ రాష్ట్రస్థాయి నోడల్ అధికారిగా వ్యవహరిస్తారు. సభ్యులుగా రాష్ట్రస్థాయి నోడల్ అధికారులు మరియు సంబంధిత శాఖలప్రతినిథులు, APMAS మరియు UNICEF ప్రతినిథులు, జిల్లాస్థాయి జీవో ఎన్జీవో సమన్వయ కమిటీకి కోవిడ్ రెస్పాన్స్ నోడల్ అధికారి నాయకత్వం వహిస్తారు మరియు జిల్లాలోని 2 లీడ్ ఎన్జీవోల ప్రతినిథులు ప్రాతినిధ్యం వహిస్తారు.

**రాష్ట్ర స్థాయి విధులు:**

- రాష్ట్ర స్థాయి జీవో-ఎన్జీవో సమన్వయ కమిటీ పనితీరుపై నిర్ధిష్ట పని విధానాన్ని తయారుచేయడం.
- జిల్లా మరియు రాష్ట్రస్థాయిలో కోవిడ్ నియంత్రణకు సంబంధించిన సమస్యలను గుర్తించడం.
- జీవో-ఎన్జీవో కమిటీ సమన్వయం మరియు కోవిడ్ నియంత్రణ పర్యవేక్షణలోని లోపాలు, సవాళ్ళను గూర్చి చర్చించడం.
- స్థానిక వనరుల రూపకల్పన మరియు అంతరాలను పరిష్కరించేందుకు సత్సంబంధాలను రూపొందించడం.
- కోవిడ్ నియంత్రణ మరియు సహాయక చర్యల అమలులోని సమస్యలను క్షేత్రస్థాయిలో క్రమబద్ధీకరించడం.
- క్షేత్ర స్థాయిలో సమాచారాన్ని సేకరించి జిల్లాలకు అవసరమైన సహాయం అందించడం.
- కోవిడ్ నియంత్రణ, వాక్సిన్ మరియు సామాజిక రక్షణ వంటి అంశాలపై సరైన సమాచారాన్ని అందరికీ చేరవేసేలా కమిటీని బలోపేతం చేయడం, ఆమోదించిన ఐ.ఇ.సి. మెటీరియల్ ద్వారా అవగాహనా కార్యక్రమాలు, ప్రచారోద్యమాలలో నిర్వహించడం.

**జిల్లా స్థాయి విధులు:**

- జిల్లా స్థాయి జీవో-ఎన్జీవో సమన్వయ కమిటీ పనితీరుకై నిర్ధిష్ట పని విధానాన్ని తయారుచేయడం.
- కోవిడ్ నియంత్రణ పనితీరుని పర్యవేక్షించి, పురోగతిని చర్చించడం.
- జిల్లాలో కోవిడ్ నియంత్రణలో భాగంగా ఎదుర్కొన్న సమస్యలను గుర్తించడం.
- జిల్లాలో పరిష్కారం కాని సమస్యలను రాష్ట్ర స్థాయి కమిటీ దృష్టికి తీసుకువెళ్ళడం.
- అందుబాటులో ఉన్న సేవలను గూర్చిన సమాచారాన్ని అందరితో పంచుకోవడం.
- కోవిడ్ మహమ్మారి సమయంలో సేవలు అందించిన వారికే మరలా అందించకుండా ఉండేందుకు ఎన్జీవోలు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, మండలాలు లేదా గ్రామాలను దత్తత తీసుకునేలా మద్దతు ఇవ్వడం.
- క్షేత్ర స్థాయి సమాచారాన్ని అధ్యయనం చేయడం మరియు కోవిడ్ నియంత్రణ, సహాయక చర్యలలో ఎన్జీవోలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సవాళ్ళను పరిష్కరించే దిశగా వారికి సహాయం అందించడం.
- లైన్ డిపార్ట్‌మెంట్స్ మరియు ఫ్రంట్‌లైన్ కార్యకర్తలకు జీవో-ఎన్జీవో కమిటీ లోని ఎన్జీవోల జాబితా, ఎన్జీవోలకు కేటాయించిన ప్రాంతాలు మరియు వారు అందించే సేవలకు సంబంధించిన మినిట్స్ రాయడం.
- ఈ జీవో-ఎన్జీవో కమిటీ యంత్రాంగం మరియు పనితీరు ఎటువంటి ఆర్థిక లావాదేవీలు, అంతరాలు లేకుండా పూర్తిగా స్వచ్ఛందంగా నిర్వహించబడుతుంది.

# మార్పు కాన్పులకు ఇంటి నుండి ఆసుపత్రికి

**గంగమ్మ, సుబ్రహ్మణ్యం భార్యాభర్తలు. గుంటూరు బాలాజీ నగర్‌లో నివాసం ఉంటున్నారు. రోడ్ల ప్రక్కన చిత్తు కాగితాల్ని, వాడి పారేసిన ప్లాస్టిక్ డబ్బాలు, ఇనుప సామాన్లు ఏరుకుని వాటిని అమ్మగా వచ్చిన ఆదాయంపై జీవనం సాగిస్తున్నారు. వీరిలాగే బాలాజీ నగర్‌లో దాదాపు 75 కుటుంబాల వారు వేస్ట్ పిక్కింగ్‌పై ఆధారపడి జీవిస్తున్నారు.**

వేస్ట్ పిక్కర్ల జీవన పరిస్థితులలో మార్పుకై పనిచేస్తున్న క్రమంలో డి.బి.ఆర్.సి. ఆధ్వర్యంలో అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఇంతకుముందు వీరి నివాస ప్రాంతంలో అందరూ ఇంటివద్దనే ప్రసవాలు చేయించుకునేవారు. అయితే ఇంటి వద్ద కాన్పుల వలన కలిగే అనర్థాలను గూర్చి అనేకమార్లు వీరికి స్థానిక అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తల సహాయంతో అవగాహన కల్పించడం జరిగింది. దాంతో గంగమ్మ, ఆమె భర్త సుబ్రహ్మణ్యం కాన్పు విషయంలో ఆసుపత్రికి వెళ్ళాలని నిర్ణయించుకున్నారు. జూన్ నెలలో గంగమ్మకు 9 నెల కారణంగా నొప్పులు రావడంతో డి.బి.ఆర్.సి. ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న బాలల విజ్ఞాన కేంద్రం టీచర్ సమాచారం మేరకు బాలాజీనగర్ నగర్ చేరుకున్న డి.బి.ఆర్.సి. కార్యకర్త వి. రవితేజ వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. పరీక్షల్ని నిర్వహించిన అనంతరం బిడ్డ అడ్డం తిరిగిందని, రక్తం ఎక్కించాలని చెప్పడంతో ఏమి చేయాలో అర్థం కాక బాధపడుతున్న సమయంలో వెంటనే రవితేజ రక్తం ఇస్తానని ముందుకు వచ్చారు. బిడ్డ అడ్డం తిరగడంతో రెండు వారాలపాటు ఆసుపత్రిలో ఉండాల్సి వచ్చింది. అయితే అవసరమైన వెంటనే రక్తం ఎక్కించడం వల్ల నార్మల్ డెలివరీ అయ్యింది. ఆస్పత్రిలో చేరడం వల్లనే బిడ్డ అడ్డం తిరిగినప్పటికీ గంగమ్మ, ఆమె బిడ్డ క్షేమంగా ఇంటికి వచ్చారు. ఇంటికి వచ్చే ముందు ఆసుపత్రి నర్స్ వచ్చి పిల్లవాడికి ఏమి పేరు పెడుతున్నారు చెబితే జనన ధృవీకరణ పత్రంలో రాస్తాము అని అడిగినపుడు వెంటనే అన్ని సమయాలలో సహాయం అందిస్తున్న డి.బి.ఆర్.సి. సంస్థకు ఎపుడూ మేము ఋణపడి వుంటాము. సంస్థ తరపున



పుట్టిన బిడ్డతో గంగమ్మ, ఆమె భర్త సుబ్రహ్మణ్యం

మాకు అండగానున్న రవితేజ పేరునే మా బాబుకు పెట్టుకుంటాం అని తెలియజేస్తూ పుట్టిన బాబుకు రవితేజ పేరును పెట్టడం కొసమెరుపు.

**ఇదే ప్రాంతానికి చెందిన కౌరగిరి సోమమ్మ, భర్త సూరయ్య అవగాహనా లేమితో మొదటి మూడు కాన్పులు ఇంటి వద్దనే చేయించుకున్నారు. అయితే డి.బి.ఆర్.సి. అవగాహనా కార్యక్రమాల అనంతరం 4వ కాన్పుకు సోమమ్మను ఆమె భర్త ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్ళాడు. అక్కడ నార్మల్ డెలివరి జరిగింది. తల్లీ, బిడ్డ ఆరోగ్యంగా ఉన్నారు. ఇంటివద్ద ప్రసవాలకు స్వస్తి చెప్పి కాన్పులకు ఆసుపత్రికి వెళ్ళడం వీరిలో మార్పుకు తొలి అడుగు.**

# అంగన్‌వాడీ సేవలను తొలిసారిగా అందుకుంటున్న అద్దంకి వేస్ట్ పిక్కర్లు

**కోవిడ్ 2వ దశ సహాయ కార్యక్రమాలలో భాగంగా ప్రకాశం జిల్లా అద్దంకి పట్టణంలోని ఊరి చివర కాలువ గట్టుపై నివాసం ఉంటున్న 15 వేస్ట్ పిక్కర్స్ కుటుంబాలను గుర్తించింది డి.బి.ఆర్.సి. వారి జీవన పరిస్థితులను గూర్చి ఆరాతీయగా కనీస అవసరాలైన త్రాగునీరు, కరెంటు, సరైన నివాసం వంటివి కూడా లేని స్థితిలో తాత్కాలిక నివాసాలను ఏర్పాటుచేసుకుని గత 20 సం॥లుగా అధ్వానంగా జీవనం సాగిస్తున్నట్టు తెలియజేశారు.**

కోవిడ్ సహాయ కార్యక్రమంలో భాగంగా వారి నివాస ప్రాంతానికి వెళ్ళిన డి.బి.ఆర్.సి. కార్యకర్త దార్ల కోటేశ్వరరావుకు 9 నెలల గర్భవతి అయిన దుర్గ అనే మహిళ కనబడింది. రెండవ కాన్పుకు సిద్ధంగా ఉన్న ఆమెను స్థానిక వైద్యశాల ద్వారా రోగనిరోధక శక్తిని పెంచేందుకు ఇంజక్షన్ వేయించుకున్నావా అని ప్రశ్నించగా అలాంటి ఇంజక్షన్ ఇప్పటివరకు వేయించుకోలేదని తెలిపింది. కనీసం స్థానిక అంగన్‌వాడీ సెంటర్ ద్వారా పౌష్టికాహారం పొందుతున్నావా అని అడుగగా అసలు ఇప్పటివరకు నాకు అంగన్‌వాడీ సెంటర్ ఎక్కడుందో కూడా తెలియదని బదులు తెలిపింది. వెంటనే




వేస్ట్‌పిక్కర్ దుర్గకు పౌష్టికాహారం అందజేస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

డి.బి.ఆర్.సి. కార్యకర్త స్థానిక ఐ.సి.డి.ఎస్.-సి.డి.పి.ఒ. కి గర్భిణి దుర్గ విషయం ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయగా సి.డి.పి.ఒ. వెంటనే స్పందించి స్థానిక అంగన్‌వాడీ సూపర్‌వైజర్, అంగన్‌వాడీ టీచర్ ఆయాతో ఆ ప్రాంతానికి వచ్చి గర్భిణి అయిన దుర్గకు ఎటువంటి (ఆధార్, రేషన్) గుర్తింపు కార్డు లేనందున ఆమెను వలస కార్మికుల జాబితాలో చేర్చి వెంటనే స్థానిక ప్రాథమిక వైద్యశాల నుండి వ్యాక్సిన్ వేయించి, వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం ద్వారా అంగన్‌వాడీ నుండి అందించే పాలు, గోధుమ పిండి, రాగిపిండి, చిక్కీలు మొ॥ పౌష్టికాహారాన్ని అందించడం జరిగింది. తదుపరి ఆ ప్రాంతంలోని 6 సం॥ల లోపు పిల్లలను ఆరుగురుని గుర్తించి స్థానిక అంగన్‌వాడీ సెంటర్‌లో వారి పేర్లను నమోదుచేయించారు. అప్పటి నుండి పిల్లలకు కూడా అంగన్‌వాడీ నుండి ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం పొందుతున్నారు.

# వేధింపుల నుండి విముక్తి పొందిన మహిళా వేస్ట్ పిక్కర్లు

**తెనాలి లోని కొలకలూరు ప్రాంతంలో వీధుల వెంట చెత్త కాగితాలు ఏరుకుంటూ జీవనం సాగిస్తున్న 17 వేస్ట్ పిక్కర్ల కుటుంబాలు ఎటువంటి సొంత ఇంటి స్థలం లేనందున కొలకలూరు పెద్ద కాలువ సమీపంలో కాలువ ప్రక్కన ప్రభుత్వ స్థలంలో డేరాలు వేసుకుని నివసిస్తున్నారు. సరైన నివాసం లేనందున చుట్టుప్రక్కల ప్రాంతాలలోని త్రాగుబోతులు ఈ వేస్ట్ పిక్కర్ల కుటుంబాలలోని మహిళలను వేధింస్తుండేవారు. వీరు ఎదుర్కొన్న వేధింపులకు ఉదాహరణే ఈ క్రింది సంఘటన.**

ఎస్టీ యానాది కులానికి చెందిన ఒక మహిళా వేస్ట్ పిక్కర్ 21 సం॥లు, మరియు ఆమె భర్త చెత్త అమ్మగా వచ్చిన కొద్దిపాటి ఆదాయంతో తమ ఇద్దరు పిల్లల్ని పోషించుకుంటూ కొలకలూరులో జీవనం సాగిస్తున్నారు.

అయితే అదే ప్రాంతానికి చెందిన 45 సం॥లు గల వ్యక్తి ప్రతి రోజూ వీరు నివాసం ఉంటున్న ప్రాంతానికి వచ్చి ఆమెతో అసభ్యకరంగా ప్రవర్తించేవాడు. ఎన్నిసార్లు ఎన్ని విధాలుగా నచ్చజెప్పాలని చూసిన అతని ప్రవర్తనలో మార్పు లేదు. అర్ధరాత్రి సమయాల్లో వారి గుడిసె వద్దకు వచ్చి ఆమెతో అసభ్యంగా ప్రవర్తిస్తూ తాను చెప్పినట్లు చేయమని లేదంటే వీరు ఉంటున్న పూరి గుడిసెకు నిప్పుపెట్టి కాల్చివేస్తానని, వారి పిల్లల్ని పెద్ద కాలువలో పడేసి చంపుతానని అనేక విధాలుగా బెదిరించేవాడు. అన్నట్టుగానే జూన్ 22, 2021న తన కోరిక తీర్చ నిరాకరించిందనే కోపంతో వారి పూరి గుడిసెను పీకివేసినాడు. ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో డి.బి.ఆర్.సి. కార్యకర్తని సంప్రదించగా వారికి ధైర్యం చెప్పి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయమని సలహా ఇవ్వడంతో వారు 23.06.2021న పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే ఫిర్యాదు చేసినప్పటికీ స్పందించకపోవడంతో డి.బి.ఆర్.సి. కార్యకర్త వాట్సప్ ద్వారా ఈ సమస్యను జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. వెంటనే ఎస్పీ ఆఫీసు అధికారులు స్పందించి పరిస్థితిని పరిశీలించి సమస్యను పరిష్కరించవలసిందిగా స్థానిక ఎస్సైకు ఆదేశాలు జారీచేయడం జరిగింది. వెంటనే స్థానిక ఎస్సై కేసు నమోదు చేశారు.

గతంలో ఇక్కడి మహిళలకు ఎవరూ దిక్కులేరని ఇబ్బందిపెట్టిన ఇతరులు కూడా ఇప్పుడు వీరి జోలికి రావడంలేదు. ✸

# మారుమూల ప్రాంతాలలో "బాలల విజ్ఞాన కేంద్రాల" ఏర్పాటు

**సరైన జీవనాధారం లేక డంపింగ్ యార్డులు, ఫుట్‌పాత్‌లు, మురికివాడలు, కాలువగట్లు, కొండ ప్రాంతాలలో వేస్ట్ పిక్కర్లు, చెంచులు, యానాదులు, ఎలుకలు పట్టేవారు, మత్స్యకారులు ఎంతో దుర్భరమైన పరిస్థితులలో జీవనం సాగిస్తున్నారు.**

వీరి పిల్లలు సైతం బడి ముఖం కూడా చూడకుండా తల్లిదండ్రులతో కలిసి పనులకు వెళుతూ బాల కార్మికులుగా మారిపోతున్నారు. ఇటువంటి పరిస్థితులలో మార్పుకై ముందుకు కదిలింది డి.బి.ఆర్.సి. మెరుగైన భవిష్యత్తుకు విద్యే సరైన సాధనం అంటూ వీరికి అవగాహన కల్పించడం మొదలు పెట్టింది. నిరక్ష్యరాస్యులుగా మిగిలిపోతున్న వీరి కుటుంబాలను అక్షరాస్యత వైపు అడుగులు వేయించేందుకు "బాలల విజ్ఞాన కేంద్రాలు" ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది డి.బి.ఆర్.సి.

స్థానిక దాతల సహకారంతో వీరి నివాస ప్రాంతాలలో బాలల విజ్ఞాన కేంద్రాలను ఏర్పాటు చేసి స్థానికంగానే వాలంటీర్లను ఎంపికచేసి పిల్లలకు వారి ఇంటివద్దనే విద్యా, విజ్ఞాన కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నారు. ఈ బాలల విజ్ఞాన కేంద్రాలలో పాఠశాల



చదువుతో పాటుగా పిల్లలకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యం, జెండర్ సమన్యాయం, గుడ్‌టచ్-బ్యాడ్‌టచ్‌లపై అవగాహన కల్పిస్తూ పిల్లల్ని ఆటపాటలతో పాల్గొనేలా ప్రోత్స హిస్తున్నది. ఇప్పటి వరకూ సరైన విద్యకు నోచుకోని వీరందరికీ చదువు యొక్క ప్రాముఖ్యతను తెలియజేసి పనిబాట నుండి బడి బాటపట్టించి విద్యావంతులుగా, బాధ్యత గల పౌరులుగా తీర్చి దిద్దడమే కర్తవ్యంగా ముందుకు పయనిస్తున్నాయి బాలల విజ్ఞాన కేంద్రాలు. ✸




**రాష్ట్రస్థాయి జీవో ఎన్జీవో కోఆర్డినేషన్ లో** భాగంగా.. కోవిడ్ కమాండ్ కంట్రోల్ అధికారి జవహర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జూమ్ మీటింగ్‌లో పాల్గొన్న..

రాష్ట్ర విపత్తు నిర్వహణా సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్, **నాగరాజు**

ఎ.పి.మాస్ అధినేత, **సి.ఎస్. రెడ్డి**

యునిసెఫ్ ప్రతినిధి, **కిషోర్**

మరియు **వివిధ జిల్లాల లీడ్ ఎన్జీవో ప్రతినిధులు**

## జిల్లా స్థాయి జీవో-ఎన్జీవో సమన్వయ కమిటీలలో భాగంగా..

**డి.బి.ఆర్.సి. గుంటూరు జిల్లా లీడ్ ఎన్జీవో గా ఎంపికయ్యింది.**

కోవిడ్ నియంత్రణ కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రకాశం జిల్లాలో ముండ్లమూరు, కురిచేడు, మండలాలను డి.బి.ఆర్.సి.కి కేటాయిస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల్లో కోవిడ్ నియంత్రణ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ, జిల్లా స్థాయి జీవో-ఎన్జీవో కమిటీలతో ఎప్పటికప్పుడు సమాచారం పంచుకోవడం జరిగింది.



▲ జిల్లా స్థాయి జీవో-ఎన్జీవో సమన్వయ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ **పి. ప్రశాంతి,** ఐ.ఎ.ఎస్.

## దళిత బహుజన నేత జల్ది ఇస్మాయిల్ బాబు గారికి అశ్రు నివాళి



జననం 07-07-1962

మరణం 12-05-2021

బాబాసాహెబ్ డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారి ఆలోచనలను ఆచరణలో చూపిన ఆత్మీయ నేస్తం జల్ది ఇస్మాయిల్ బాబు. దళితులంటే వెనుకబాటుతనం, పిరికితనం అని ముద్రించుకుపోయిన భావజాలానికి స్వస్తి చెప్పేలా బ్యాంకు ఉద్యోగం సంపాదించి, అంతటితో ఆగకుండా సమాజంలో దళితులు ఎదుర్కొంటున్న అవమానాలను, ఛీత్కారాలను ముక్కుసూటిగా ప్రశ్నించగల ధీశాలి ఆయన. పారిశ్రామికవేత్తగా ఎదిగి ఎందరికో మార్గదర్శకంగా నిలిచిన దార్శనికుడు. సవాళ్ళను సైతం చెరగని చిరునవ్వుతో స్వీకరించే ఆయన 12.05.2021న కరోనాతో పోరాటంలో తుదిశ్వాస విడిచారు. మా ఆత్మీయనేత జల్ది ఇస్మాయిల్ బాబు గారికి డి.బి.ఆర్.సి. తరపున అశ్రునివాళి అర్పిస్తున్నాము.




**సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో ఒకటైన 'అసమానతల తగ్గింపు' అనే అంశంపై జాతీయస్థాయి సమావేశం లో మాట్లాడుతున్న అంబేడ్కర్ ఇంటర్నేషనల్ సెంటర్, న్యూఢిల్లీ ఎకాడమిక్ హెడ్ డా॥ దేవేంద్ర సింగ్**

**సమతుల్య** భావజాలంతో అసమానతల పరిష్కారం సాధ్యమని నిరూపిస్తూ దేశంలో ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలిచిన గొప్ప వ్యక్తి డా॥ బి.ఆర్. అంబేద్కర్ అని ప్రొఫెసర్ దేవేందర్‌సింగ్ అన్నారు. ఏప్రిల్ 9,2021న గుంటూరులోని హోటల్ వి.రాయల్‌పార్క్ నందు నిర్వహించిన జాతీయస్థాయి సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ దేశాభివృద్ధిలో అసమానతల నిర్మూలన యొక్క ప్రాముఖ్యతను వివరించారు.

అసమానతల ఉనికి అనేది ఒక ప్రాంతానికి, ఒక సమూహానికీ లేదా ఒక లింగానికి మాత్రమే పరిమితం కాలేదు. కాబట్టి దేశాభివృద్ధికి మరియు అసమానతల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలని ఆయన అన్నారు. దశాబ్దాలుగా ఉన్న లింగ, ఆర్థిక, సామాజిక మరియు రాజకీయ అసమానతలు దేశాభివృద్ధికి అవరోధాలుగా మారాయని దేవేంద్రసింగ్ వివరించారు.

భారత రాజ్యాంగంలో మహిళల హక్కులు మరియు రక్షణ చట్టాలను రూపొందించడం ద్వారా బాబాసాహెబ్ అంబేద్కర్ లింగ సమానత్వం కోసం పోరాడారు అని తెలియజేశారు. సామాజిక, ఆర్థిక అంతరాలను తొలగించేందుకు ప్రతి ఒక్కరూ ఎప్పటికప్పుడు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటూ విద్యావంతులుగా ఎదిగి తమ కుటుంబాలను, కమ్యూనిటీని అభివృద్ధి వైపు నడిపించాలని ఆయన సూచించారు. వేళ్ళూనుకుపోయిన రాజకీయ అంతరాలను నిర్మూలించేందుకు చట్ట సభలలో అణగారిన వర్గాల ప్రాతినిధ్యం ముఖ్యమని, అదేవిధంగా క్షేత్రస్థాయిలో అసమానతలను రూపుమాపేందుకు చట్టాలు, విధానాల రూపకల్పనలో అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్యం అవసరముందని ఆయన అభిప్రాయపడ్డారు.

కార్యక్రమంలో పాల్గొన్న సైకాలజిస్టు పి. సుబ్బారావు మాట్లాడుతూ లక్ష్యం సాధించేందుకు పనిలో స్పష్టత, నిబద్ధత మరియు నిరంతర ప్రయత్నం అవసరమని అన్నారు. అదేవిధంగా అసమానతల నిర్మూలనకై పనిచేసేటప్పుడు ముందుగా అందుకు అవసరమయ్యే మార్పు మనవద్ద నుండే ప్రారంభం కావాలని సూచించారు.

మేడ్ రాష్ట్ర అధ్యక్షుడు మురికిపూడి దేవపాల్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం మరియు అభివృద్ధికై కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థలు, కార్యకర్తలు అందరూ "అసమానతల నిర్మూలనకై" ఐకమత్యంతో పోరాడాలని పిలుపునిచ్చారు.

ఇంకా ఈ సమావేశంలో డెవలప్‌మెంట్ కన్సల్‌టెంట్ జి. జగదీష్, హ్యాపెన్ ఎన్జీఓ ఛైర్మన్ టి. శ్రీనివాస్, ట్రాన్స్‌జెండర్స్ ప్రతినిధి సత్య, డొమెస్టిక్ వర్కర్ల ప్రతినిధి మేరీ, వేస్ట్ పిక్కర్ల ప్రతినిధి హరికృష్ణ తదితరులు పాల్గొని వారి కమ్యూనిటీకి చెందిన సమస్యలను, ఇబ్బందులు మరియు ఎదుర్కొంటున్న అసమానతలను గూర్చి క్లుప్తంగా చర్చించడం జరిగింది.




డి.బి.ఆర్.సి. ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ అల్లడి దేవకుమార్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో డా॥ పారా రమేష్, డి.బి.ఆర్.సి. ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్, డి.బి.ఆర్.సి. కార్యకర్తలు పాల్గొన్నారు.




▲ నిత్యావసర వస్తువులతో కూడిన జెండాఊపి ప్రారంభిస్తున్న కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ **కె. మోహన్‌కుమార్**




▲ ఒంగోలు ఇందిరమ్మ కాలనీలో గర్భిణీ, బాలింతలకు పోషకాహార కిట్లను అందజేస్తున్న ప్రకాశంజిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రాజక్ట్ డైరెక్టర్ **జి. లక్ష్మీదేవి,** చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ **ఎన్. వెంకటేశ్వర్లు** మరియు డి.బి.ఆర్.సి. ప్రతినిధులు

DBRC Dalit Bahujan Resource Centre

**దళిత బహుజన రిసోర్స్ సెంటర్**

డోర్.నం. 4-16-25/6, బండ్లమూడి కాంప్లెక్స్, 4వ లైను, భారత్‌పేట, అమరావతి రోడ్, గుంటూరు-522 002.

ఫోన్: 0863-2254271 | ఇ-మెయిల్ : apdbrc@gmail.com